- డిమెన్షియాతో బాధపడే వారితో గానీ, వారి కుటుంబ సభ్యులతో గానీ, వారి సంరక్షకులతో గానీ మాట్లాడండి.
- జీవితాన్ని ఉత్సాహంగా ఆస్వాదించే ప్రయత్నంచేయండి. డిమెన్షియా వ్యాధి గ్రస్తులు, వారి సంరక్షకులు వీలయినంత ఎక్కువగా అందరితో కలవాలి.
- కొత్త సమస్యలను భరిస్తూ కూర్చోకండి. సమాచారం, సహకారం, సలహ అడిగి తెలుసుకుని సమస్యలను అధిగమించే ప్రయత్నం చేయండి.

## మరింత సమాచారం ఎక్కడ దొరుకుతుంది?

డిమెన్షియా వ్యాధిగ్రస్తులను, వారి సంరక్షకులకు సహాయం చేయడానికి "అల్జీమర్స్ మరియు సంబంధిత వ్యాధుల సొసైటీ ఇండియా-హైదరాబాద్ డెక్కన్" అనే సంస్థ ఉంది. మేము సమాచారం, సహాయం, హైదరాబాదు చుట్టు ప్రక్కల సేవలు, సంరక్షకుల సహాయక గ్రుపుల నెట్‌వర్క్ అందిస్తాం.

మా వెబ్‌సైట్‌లో మీకు మరింత సమాచారం లభిస్తుంది. అలాగే డిమెన్షియా, సంబంధిత వ్యాధులపై తాజా సమాచారం లభ్యమవుతుంది. మా ఇమేయిల్ గ్రుపులో సభ్యులుగా చేరి తాజా సమాచారం పొందండి. తోటి సంరక్షకులతో మీ ఆలోచనలు పంచుకోండి.

**ARDSI హైదరాబాద్ డెక్కన్,**
గది నెం:3, మెమరీ క్లినిక్,
మిల్లెనియం బ్లాక్, గ్రౌండ్ ఫ్లోర్,
NIMS (నిమ్స్), పంజాగుట్ట,
హైదరాబాదు - 500 082 (ఆం.ప్ర.)
టెలి ఫోన్: + 91-40-66103413
మొబైల్: + 91 9885069539
ఇమెయిల్: ardsihyd@gmail.com
వెబ్‌సైట్: www.ardsihyd.org

కనిపెట్టలేకపోతే ఆయన / ఆవిడ మిమ్మల్ని లేక మీ బంధువును ఎవరైనా స్పెషలిస్టును సిఫార్సు చేయవచ్చు. ఆ స్పెషలిస్టు ఇంకొన్ని పరీక్షలు నిర్వహిస్తారు. మీకు కనిపించే లక్షణాలకు వేరే కారణాలేమీ లేవని తేల్చిన తరువాతే డిమెన్షియాను నిర్ధారించగలరు. అందువల్ల అన్ని రకాల వైద్య పరీక్షలు అవసరమవుతుంది.

డిమెన్షియా ఎంత తొందరగా నిర్ధారిస్తే, అంత తొందరగా ఆ వ్యాధిగ్రస్తులు దానితో రాజీ పడడానికి, భవిష్యత్ ప్రణాళిక వేసుకోవడానికి, అవసరమైన సేవలు వినియోగించుకోవడానికే వీలవుతుంది.

ఒక శుభవార్త ఏమిటంటే, కొన్ని రకాల డిమెన్షియాలను, కొంతమంది వ్యక్తులకు చికిత్సలున్నాయి - ముఖ్యంగా అల్జీమర్స్ వ్యాధి. పరిశోధనలు నిరంతరాయంగా ముందుకు సాగుతున్నాయి.

## నేనేం చేయగలను?

మీకు గానీ, మీకు తెలిసిన వారికి గాని డిమెన్షియా ఉంటే, దానితో రాజీపడడం కష్టం కావచ్చు. మీకు ఏమనిపిస్తుందో, ఎం చేయగలరో ఎవరితోనైనా మాట్లాడి పంచుకోండి, తెలుసుకోండి. ఈ క్రింది వారితో మీరు మాట్లాడొచ్చు

ARDSI హైదరాబాద్ డెక్కన్,
+ 91-40-66103413
సోమవారం నుండి శనివారం వరకు
ఉ. 10 గం. నుండి సా. 5 గం. వరకు

- మీ భావాలను ఇతర కుటుంబ సభ్యులతో, స్నేహితులతో పంచుకోండి. ఈ కరపత్రాన్ని, ఇతర సమాచారాన్ని వారికి అందించండి.
- ఏమైనా మార్పులు గమనిస్తే డాక్టరుకు చెప్పండి.
- ఏయే సేవలు అందుబాటులో ఉన్నాయో తెలుసుకోండి వీలయినంత ఎక్కువ సహాయం తీసుకోండి.
- సౌకర్యాల గూర్చి తెలుసుకొని వాటిని పొందండి.

# What is dementia?



REMEMBER THOSE WHO CANNOT REMEMBER
ARDSI

ARDSI Hyderabad Deccan

## "డిమెన్షియా" అంటే ఏమిటి?

### అదేమిటి? దానికేమిచేయాలి?

"డిమెన్షియా" అంటే మెదడుకున్న శక్తి క్రమక్రమంగా సన్నగిల్లడం. డిమెన్షియాలో అనేక రకాలున్నాయి కానీ, సర్వసాధారణమైనది మాత్రం "అల్జీమర్స్ వ్యాధి". ఇతర రకాల డిమెన్షియాలలో కొన్ని: వాస్క్యులర్ డిమెన్షియా, లూయా బాడీ డిమెన్షియా, ఫ్రంటోటెంపొరల్ డిమెన్షియాలు (పిక్స్ వ్యాధి వంటివి), ఆల్కహాలు సంబంధమైన డిమెన్షియాలు. ఒకోసారి ఒకటికన్న ఎక్కువ రకాల డిమెన్షియా ఉండే అవకాశం ఉంది. ఉదాహరణకి, అల్జీమర్స్ వ్యాధి, వాస్క్యులర్ డిమెన్షియా. ఈ వ్యాధులన్నింటికీ ఉమ్మడి లక్షణమేమంటే అవి మెదడులోని జీవకణాలకు నష్టపరిచి చంపివేస్తాయి. ఫలితంగా మెదడు చెయ్యవలసినంత సమర్థవంతంగా పని చేయలేదు.

ఇండియాలో 32 లక్షల మంది డిమెన్షియాతో బాధ పడుతున్నారని అంచనా. ఇది సాధారణంగా వృద్ధుల్లో కనిపించే వ్యాధి. అయితే నలభై, ఏభైల వయసు వారికి, ఇంకా చిన్న వారికి కూడా ఈ వ్యాధి కలగవచ్చు.

### డిమెన్షియాకు కారణమేమిటి?

"డిమెన్షియా" ఎందువల్ల కలుగుతుందో కచ్చితంగా ఇంకా తెలియదు. ప్రపంచ వ్యాప్తంగా వైద్య పరిశోధకులు ఈ విషయమై తెలుసుకోవడానికి, చికిత్స కనిపెట్టడానికి కృషి చేస్తున్నారు.

అల్జీమర్స్ వ్యాధి మెదడులోని జీవకణాలకు ఒక్కొక్కటిగా నష్టపరిచి, మెదడును సరిగా పని చేయనీయకుండా చేస్తుంది. అమిలాయిడ్ అనే ప్రొటీన్ పొరలుగా మేట వేసుకుపోవడం, మెదడులోని జీవకణాల్లో ఉండే అతి సూక్ష్మ ఫిలమెంట్లు ఒకదానితో ఒకటి పెనవేసుకుపోవడం ఈ వ్యాధి లక్షణాలు. ఈ మార్పులు ఎందుకు సంభవిస్తాయో, వాటిని ఎలా అరికట్టాలన్న విషయంపై ప్రస్తుతం పరిశోధనలు జరుగుతున్నాయి.

అల్జీమర్స్ వ్యాధిలో కొన్ని అరుదైన రకాలు 65 ఏళ్ళ క్రింద వయస్సున్న వారికి వంశ పారంపర్యంగా సంక్రమించవచ్చు. లోపభూయిష్ఠమైన జన్యువుల కారణంగా అమిలాయిడ్ ప్రొటీన్లు మేటవేసుకుపోవడం జరగవచ్చు. ఇతర రకాల అల్జీమర్స్ వ్యాధిలో కూడా జన్యువుల ప్రభావం ఉండొచ్చని ఇటీవలి పరిశోధనలు వెల్లడిస్తున్నాయి. అయితే, దీనర్థం అల్జీమర్స్ వ్యాధి ఉన్న వారి పిల్లలకు ఈ వ్యాధి సంక్రమించి తీరుతుందని కాదు. వాస్క్యులర్ డిమెన్షియాల్లో మెదడులోని జీవకణాలకు జరిగే రక్త సరఫరాలో సమస్యలుంటాయి. ఉదాహరణకు, కొంత మందిలో సూక్ష్మమైన స్ట్రోక్స్ కారణంగా మెదడులోని చిన్న చిన్న భాగాలు దెబ్బ తింటాయి.

ఫ్రంటోటెంపొరల్ డిమెన్షియాల్లో నిర్ణయం తీసుకోవడం, ప్రవర్తన, ఉద్వేగం, భాషల నియంత్రణకు సంబంధించిన మెదడు భాగాలు దెబ్బతింటాయి. ఇలా ఎందుకు జరుగుతుందో పూర్తిగా తెలియదు గానీ కొన్ని రకాల ప్రొటీన్లు మెదడు జీవకణాల్లో అపరిమితంగా పెరిగిపోవడం కారణంగా తెలుస్తోంది. ఫ్రంటోటెంపొరల్ డిమెన్షియాలో 30-50 శాతం కేసుల్లో వంశపారంపర్యంగా ఈ వ్యాధి ఉండే అవకాశం ఉంది.

### లక్షణాలేమిటి?

డిమెన్షియాతో బాధపడే ప్రతి వ్యక్తీ విలక్షణంగా ఉంటారు. వారి వ్యాధి లక్షణాలు మెదడులో ఏ ఏ భాగాలు దెబ్బ తిన్నాయన్నదానిపై ఆధారపడి ఉంటాయి. డిమెన్షియాలో అత్యంత సర్వసాధారణమైన లక్షణం మతిమరుపు. అయితే ప్రతి మనిషీ ఏదో సమయంలో మతిమరుపుకు లోనవుతారని గుర్తుపెట్టుకోవాలి. చాలా మందికి వృద్ధాప్యం మీదపడే కొద్దీ ఈ మతిమరుపు పెరుగుతుంది. కాని డిమెన్షియా ఉన్న వ్యక్తులకు కొత్త వారి పేర్లే కాకుండా కుటుంబ సభ్యుల పేర్లు కూడా గుర్తుండవు. పొయ్యి మీద ఏదన్నా పెట్టి మరిచిపోతారు. భోజనం చేశామో లేదో గుర్తుండదు. తమకుతెలియకుండానే అడిగిన ప్రశ్నే మళ్ళీమళ్ళీ అడుగుతూ ఉంటారు.

డిమెన్షియా వ్యాధి గ్రస్తులకు కాలస్పృహ ఉండదు. అది ఏ రోజో, రోజులో ఏ సమయమో మరిచిపోతారు. ఎక్కడున్నారో మరిచిపోతారు. పరిచితమైన ప్రదేశాలు కూడా అపరిచితంగా తోస్తాయి. బాగా తెలిసిన వ్యక్తుల్నే గుర్తుపట్టలేరు.

డిమెన్షియా వ్యాధి గ్రస్తులు తరచుగా అయోమయంలో పడిపోతుంటారు. ఆలోచన చేసే శక్తి, తార్కిక శక్తి, అంచనా వేసే శక్తి దెబ్బతింటాయి. విచిత్రమైన నిర్ణయాలు తీసుకుంటారు. సమస్యలు పరిష్కరించడం కష్టమైపోతుంది. డబ్బు నిర్వహించడం కష్టమవుతుంది. చిల్లర ఎంత వస్తుందో, డబ్బు విలువ ఎంతో మరిచిపోతారు.

డిమెన్షియా వల్ల వ్యక్తిత్వంలోనూ, ప్రవర్తనలోనూ కూడా మార్పులొస్తాయి. చురుగ్గా, ఉత్సాహంగా ఉండే వారు మందంగా మారిపోతారు. ఆహ్లాదకరంగా, మర్యాదపూర్వకంగా మాట్లాడే వారు కటువుగా, పొగరుగా మారిపోతారు. ఈ మార్పులు బంధువులకు, స్నేహితులకు ఎంతో మనస్తాపం కలిగిస్తాయి. తమకు తెలిసిన మనిషి వారికి కనిపించరు.

క్రమక్రమంగా, కొన్ని సంవత్సరాలకు, మెదడు నిర్వహించే అనేక చర్యలు దెబ్బ తింటూవుంటాయి. చివరికి డిమెన్షియా వ్యాధిగ్రస్తులను అతి సాధారణ పనులైన బట్టలు వేసుకోవడం, తినడం, టాయిలెట్ వెళ్ళడం వంటి వాటిలో కూడా సహాయం అవసరం కావచ్చు.

### ఏం చేయాలి?

కొన్ని లక్షణాలు గమనించిన వెంటనే ఒక నిర్ణయానికొచ్చేయడం సరి కాదు. అయోమయం, మతిమరుపు కనిపిస్తే ఒక వ్యక్తికి డిమెన్షియా తప్పనిసరిగా రావాలనీ లేదు. ఇన్‌ఫెక్షన్లు, డిప్రెషన్, కొన్ని మందుల సైడ్ ఎఫెక్ట్‌లు కూడా ఇవే లక్షణాలను కలిగించవచ్చు. మీకు భయంగా ఉంటే, వెంటనే డాక్టర్ని సంప్రదించండి.

ఈ లక్షణాలను మీ డాక్టరు ఏ కారణం